# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

ఆదివారం 1 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 1, 2023 | MAHABUBABAD | పేజీలు : 12 PAGES





అమృతమూర్తికి అశ్రునివాళి

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నతమైన వ్యక్తిత్వం మీది.. పౌల్ట్రీ రంగ విద్యా బోధనలో ఒక శిఖరం మీరు.. పౌల్ట్రీ రంగంలో మీ సేవలు మరువలేనివి.. మీరు మాకు నేర్పిన విద్యాబుద్ధులు మా భవితకు బంగారు బాటలు వేశాయి.. భౌతికంగా దూరమైన, మీరు చూపిన బంగారు బాటలో నడుస్తున్న మా అందరి కుటుంబాలలో, మా మదిలో ఎల్లవేళలా మీ జ్ఞాపకాలు మెదులుతూనే ఉంటాయి. మీ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆభగవంతుని మనసారా ప్రార్థిస్తూ..

శోకతప్త హృదయాలతో.. మీ ప్రియ శిష్యులు

Dr. E. Gopal Reddy Garu MVSC
DOB : 12-11-1940 DOD: 20-09-2023
Rtd., AD (AH)
Head of the Poultry Dept. L.B. College, Warangal

లాల్‌బహదూర్ కళాశాల
అన్ని రంగాల పౌల్ట్రీ విద్యార్థులు




జిల్లా కేంద్రంలోని బయ్యారం రోడ్డులో ఇంజినీరింగ్ కళాశాలకు కోసం కేటాయించిన స్థలం

- ఫిబ్రవరిలో పరిశీలించి ఓకే చేసిన త్రిసభ్య కమిటీ
- త్వరలో మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన
- ఏర్పాట్లు చేస్తున్న జిల్లా అధికారులు
- ప్రస్తుతం పాత కలెక్టరేట్ భవనంలో తాత్కాలికంగా కొనసాగుతున్న కళాశాల

## ఇంజినీరింగ్ కళాశాలకు
# పక్కా భవనం

### బయ్యారం రోడ్డులో 25 ఎకరాలు కేటాయింపు

2లో

జిల్లాలో ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత భవన నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ నుంచి వచ్చిన త్రిసభ్య కమిటీ సభ్యులు జిల్లాలో పర్యటించి, పలు చోట్ల స్థలాలను పరిశీలించారు. చివరకు బయ్యారం రోడ్డులోని 25 ఎకరాల భూమిని ఇంజినీరింగ్ కాలేజీ పక్కా భవనానికి కేటాయించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను తహసీల్దార్ కళాశాల ప్రిన్సిపాల్‌కు అప్పగించారు. త్వరలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతులమీదుగా పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది.

*-మహబూబాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ)*




ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బలరాం నాయక్‌కు స్థలం పత్రాలను అందజేస్తున్న తహసీల్దార్

సమైక్య పాలనలో చేనేత రంగం అభివృద్ధికి నోచుకోలేదని, పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గుర్తింపు తీసుకొచ్చారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రూ.20 లక్షలతో పాలకుర్తిలో నిర్మించే పద్మశాలీ కల్యాణ మండపం పనులకు శనివారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు ఇస్తున్నట్లుగానే చేనేత, గీత కార్మికులకు పింఛన్ అందిస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనన్నారు. నేతన్నకు బీమా పథకాన్ని 57 ఏళ్ల నుంచి 75 ఏళ్లకు పెంచుతూ సీఎం కేసీఆర్ ఆదేశాలిచ్చారని వివరించారు. త్వరలోనే కొడకండ్లలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎర్రబెల్లి పేర్కొన్నారు.

*-పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 30*



పాలకుర్తిలో నిర్వహించిన పద్మశాలీల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## బీఆర్‌ఎస్ పాలనలోనే
# చేనేతకు గుర్తింపు

- సీఎం కేసీఆర్ కృషితోనే వృత్తిదారులకు పూర్వవైభవం
- త్వరలోనే కొడకండ్లలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు
- చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

8

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కారు ధ్యేయం
- ప్రతి గడపకూ ప్రభుత్వ పథకాలు అందజేత
- నియోజకవర్గంలో రూ.200కోట్లతో అభివృద్ధి పనులు
- ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్
- రూ.26కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

6లో



పెద్దముప్పారంలో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

- కోర్టు కేసులను సత్వరం పరిష్కరించాలి
- హైకోర్టు జడ్జి ప్రియదర్శిని
- జిల్లా కోర్టులోని వసతుల పరిశీలన
- విద్య, వైద్యం వివరాలు వివరించిన కలెక్టర్ శశాంక
- అనంతాద్రి, వీరభద్రస్వామి ఆలయాల్లో జడ్జి ప్రత్యేక పూజలు

8

## బాల్య వివాహాలు చేస్తే
# కఠిన చర్యలు..



సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి ప్రియదర్శిని